# జాతీయ ఆహార భద్రతా మిషన్ – నూనెగింజలు

# జాతీయ ఆహార భద్రతా మిషన్- నూనెగింజలు

## 1. ఉపోద్ఘాతం



ISOPOM–నూనెగింజలు,ఆయిల్‌పామ్ మరియు మొక్కజొన్న వంటి ముఖ్య పథకాలను భారత ప్రభుత్వం 11వ పంచవర్ష ప్రణాళికలో ప్రారంభించారు. ఈ పథకాలను 12వ పంచవర్ష ప్రణాళికలో MM-I నూనెగింజలను మరియు MM-II ఆయిల్ పామ్‌గా, NMOOP పథకము క్రింద కొనసాగించబడినవి. మొక్కజొన్న పథకంను ఏప్రిల్ 1, 2014 నుండి జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకంలో కలుపబడినది. 2018-19 సం॥ నుండి నూనెగింజల మరియు పామాయిల్‌ల జాతీయ మిషన్ నుండి విడి వడి NFSM- నూనెగింజలుగా ఆవిర్భవించినది.

## 2. ఉద్దేశ్యం

**NFSM - నూనెగింజలు పథకం:** నూనె గింజలు, పామాయిల్ మరియు ఇతర వృక్షాల నుండి వంట నూనెల ఉత్పత్తి పెంపుదలకు ఉద్దేశించినది. ఈ మిషన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2014-15 నుండి NMOOP పథకంగా కొనసాగించబడుతూ 2018-19 సం॥లో NFSM లో కలుపబడి NFSM - నూనె గింజలుగా ఆవిర్భవించినది.

**NFSM- నూనె గింజలు లక్ష్యం:** నూనెగింజల ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుట. ఈ పథకాన్ని వ్యవసాయశాఖ అమలు చేయును.

## 3. ఆచరించు పద్ధతి



- ఇటీవల విడుదల చేసిన విత్తనాల రకాలను కొనసాగించుచూ ధృవీకృత విత్తనాల అందుబాటును పెంచుట.
- IPM/INM సూక్ష్మ సేద్యం మరియు ఉత్పత్తి/సంరక్షణల నూతన సాంకేతికతను ప్రదర్శించుచూ FLD/ప్రదర్శనల ద్వారా రైతుల పొలము నందు సమగ్ర పంటలను ఎక్కువ విస్తీర్ణంలో నిర్వహించుట.
- ఆధునిక క్షేత్ర సాధనాల/ పరికరాల పంపిణీ ద్వారా వ్యవసాయ యాంత్రీకరణను అభివృద్ధి చేయుట.
- పొలంబడి (FFS)తో పాటు అంతర్గత శిక్షణల ద్వారా, రైతుల, విస్తరణ కార్యకర్తల సామర్ధ్యాన్ని పెంచుట

## 4. బడ్జెట్ 2018-19 సం॥లో కేంద్ర మరియు రాష్ట్ర నిధులు వినియోగం 60:40 నిష్పత్తిలో జరుగును.

## 5. అమలు చేయు ప్రాంతాలు

NFSM- **నూనె గింజలు** క్రింద ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో అమలుచేయబడును.

## NFSM- నూనెగింజల యొక్క కార్యాచరణ ప్రణాళిక

భారత ప్రభుత్వం 2018-19 సం॥లో NFSM - నూనె గింజల కొరకు రూ. 2083.34 లక్షల నిధులు కేటాయించినది.

భారత ప్రభుత్వ కేటాయింపుల ప్రతిపాదిత వివరాలు అంశాల వారీగా NFSM నూనె గింజల పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కొరకు అనుబంధములో సూచించబడింది.

| క్రమ సంఖ్య | పథకము పేరు | అమలు చేయు శాఖ | కేటాయింపు (లక్షలలో) | | |
|---|---|---|---|---|---|
| | | | కేంద్ర వాటా | రాష్ట్ర వాటా | మొత్తం |
| 1 | NFSM నూనె గింజలు | వ్యవసాయశాఖ | 1250.01 | 833.34 | 2083.34 |

### ప్రణాళిక అంశాలు

NFSM- **నూనె గింజలు** క్రింద అంశాలు మూడు విధాలుగా విభజింపబడ్డాయి. అవి **విత్తనాలకు సంబంధించిన అంశాలు, ఉత్పత్తికి సంబంధించిన అంశాలు మరియు సాంకేతికత బదిలీ.** ఈ ప్రణాళిక 2018-19 సం॥లో క్రింది అంశాలతో అమలు చేయబడును.

### I. విత్తనాలకు సంబంధించిన అంశాలు

మొత్తం బడ్జెట్‌లో 30% విత్తనాలకు సంబంధించిన అంశాలు ప్రతిపాదించబడినవి. అనగా బ్రీడర్ విత్తనములు కొనుటకు, ఫౌండేషన్ విత్తనాలు, ధృవీకరణ విత్తనాల ఉత్పత్తికి, ధృవీకరణ విత్తనాల ఉత్పత్తి మరియు పంపిణీకి సంబంధించినవి.

#### ఎ. బ్రీడర్ విత్తనం (బ్రీడర్ సీడ్) కొనుగోలు

బ్రీడర్ విత్తనాలు భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ICAR) / రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (SAUs) / కృషి విజ్ఞాన కేంద్రాలు (KVKs) మొ॥ సంస్థలచే ఉత్పత్తి చేయబడును. ఈ బ్రీడర్ విత్తనాల ధరలో 100% వ్యవసాయశాఖ SAUs/KVKs, రాష్ట్ర విత్తనాల కార్పోరేషన్/ఫెడరేషన్ మొ॥లగు సంస్థలచే నిర్ణయించబడిన ధరల ప్రమాణాలను అనుసరించి చెల్లించును.

#### బి) ఫౌండేషన్ మరియు ధృవీకరణ విత్తనాల ఉత్పత్తి

గత 10 సం॥లలోపు విడుదల చేసిన విత్తన రకాలపై క్వింటాలుకు 2500 రూపాయల ప్రకారం ఆర్థిక సహాయం పరిమితి చేయబడినది. అదనంగా క్వింటాలుకు 1000 రూపాయలు సహాయం అందించబడినది. ఇందులో క్వింటాలుకు 750 రూపాయలు ధృవీకరణ ఖర్చులకై విత్తనాల ప్రాసెసింగ్ చేయుటలో వచ్చిన నష్టాన్ని భర్తీ చేయుటకై రైతులకు చెల్లించబడును. మిగిలిన రూ. 250 విత్తనాల ఉత్పత్తి సంస్థలకు ధృవీకరణ మరియు ఉత్పత్తి మొదలగు ఖర్చుల నిమిత్తమై చెల్లించబడును.

### సి) ధృవీకరణ విత్తనాలు రాయితీపై పంపిణీ చేయుట

2018-19 సం॥లో 14,503 క్వింటాళ్ళ ధృవీకరణ విత్తనాల రకాలను పంచుటకు ప్రతిపాదించబడినది. దీనికై 10 సం॥లోపు విడుదల చేసిన విత్తన రకాలపై క్వింటాలుకు 4,000 రూపాయలు ప్రకారం రాయితీ పై ఇవ్వబడును మరియు 10 సం॥లకు మించని నువ్వుల రకాలు 50 శాతం రాయితీతో క్వింటాలుకు 5,000 రూపాయలకు పరిమితం చేయబడినది.

### డి. విత్తనాల మినీ కిట్లు (భారత ప్రభుత్వం 100 శాతం నిధులు సమకూర్చును)

ప్రతి 25 హెకార్టుల భూమికి ఒక మినీ కిట్ కేటాయించుట జరుగును. ఈ కిట్‌లో వేరుసెనగ విత్తనాలు 20 కిలోలు అందించబడును. ఈ కిట్లు పూర్తి రాయితీ పై ఎంపిక చేసిన రైతులకు పంపిణీ చేయటం జరుగుతుంది.

## II. ఉత్పత్తి సాధనాలు

### ఇ) PP పరికరాలు

SC/ST/SF/MF స్త్రీ బృందాలకు PP పరికరాలు (చేతితో నడిపించు నాప్‌సాక్ (స్ప్రేయర్లు) పంపిణీ చేయుటకు ప్రతిపాదించబడినవి. దీన్ని కొనుటకై ప్రతి పరికరం యొక్క ధరలో 50 శాతం కానీ, లేదా 800 రూపాయలు కానీ (ఏదీ తక్కువైతే అది) మంజూరు చేయడం జరుగుతుంది. ఇతర రైతులకు పరికరం యొక్క ధరలో 40శాతం కానీ, లేదా 600 రూపాయలు కానీ, ప్రతీ పరికరానికి కేటాయించబడినది.

(16 లీటర్ల కంటే ఎక్కువ సామర్థ్యంగల) పవర్ (స్ప్రేయర్లు కూడా పంపిణీ చేయుటకు ప్రతిపాదించబడినది. ప్రతి పరికరము యొక్క ధరలో 50 శాతం కానీ, లేదా 10,000 రూపాయలు కానీ, (ఏది తక్కువైతే అది) కేటాయించబడినది. ఇతర రైతులకు పరికరాల ధరలో 40 శాతం, లేదా 8000 రూపాయలుగానీ ప్రతిపాదించబడినది.

### ఎఫ్) సస్యరక్షణ రసాయనాలు

నూనెగింజల ఉత్పత్తిలో తరుచుగా ఎదుర్కొను సమస్య చీడ పీడల ఉధృతి, అవసరాన్ననుసరించి, క్రిమిసంహారకాలు, శిలీంద్రనాశకాలు, జీవక్రిమి సంహారకాలు, ధరలో 50 శాతం, కానీ లేదా హెక్టారుకు 500 రూపాయలు మించకుండా, చీడ పీడలు ఆర్థికంగా నష్టస్థాయి (ETL) కంటే ఎక్కువగా సంభవించినప్పుడు రైతులకు రాయితీ పై అందించబడును.

### జి) కలుపు నాశకాలు

పంటలో మృత్తికా పోషకాలు ఫలవంతముగా ఉపయోగించుట, పంట యొక్క తొలి దశలో కలుపు నివారణ చర్యలు చాలా ముఖ్యమైనవి, కలుపు నాశకాల ధరలో 50శాతం,, హెక్టారుకు రు. 500 మించకుండా రైతులకు అందించబడును.

### హెచ్) రైజోబియం వర్ధనం/ భాస్వరాన్ని కరిగించే బాక్టీరియా (PSB)/ అజటోబాక్టర్‌ల వర్ధనం

వీటిపై సబ్సిడీ హెక్టారుకు రు.300 కానీ లేదా దాని ధరలో 50 శాతం కానీ ఏది తక్కువైతే అది ANGRAU మరియు ఈ శాఖల ప్రయోగశాలల ద్వారా పంపిణీ చేయబడును.

### ఐ) చేతితో/ ఎద్దులులాగేవి/ ట్రాక్టర్‌తో నడిచే అభివృద్ధిపరచిన వ్యవసాయ పనిముట్ల పంపిణీ/యంత్రాలు అందజేయుట

ఎ) మనుష్యులు నడిపించే/ ఎద్దులు లాగే క్షేత్ర పనిముట్లు వాటి ధరలో 50శాతం, ప్రతీ పరికరానికి రూ. 10,000లకు మించకుండా SC/ST/SF/MF మహిళా బృందాలకు పంపిణీ చేయుటకు ఆర్థిక సహాయం అందించబడును.

బి) రోటోవేటర్లు/ సీడ్ డ్రిల్/మల్టీక్రాప్‌ప్లాంటర్/రిడ్జ్‌ఫరో/ప్లాంటర్/పవర్ వీడర్/ గ్రౌండ్‌నట్ డిగ్గర్ మరియు మల్టీక్రాప్‌త్రెష్షర్లు వంటి ట్రాక్టరుతో నడిపే వ్యవసాయ క్షేత్ర యంత్రాలు పంపిణీ చేయబడును. ఇవి వాటి ధరలో 50శాతం, ప్రతీ యంత్రానికి రూ. 63,000/–లకు మించకుండా, SC/ST/SF/MF/ మహిళా బృందాలకు ఆర్థిక సాయం అందించబడును.

## సూక్ష్మనీటి పారుదల పద్ధతులు

### జె) తుంపర సేద్య (స్ప్రింక్లర్ల) నీటి పారుదల సాధనాల పంపిణీ

నూనెగింజల ఉత్పత్తి దారులకు స్ప్రింకర్ల నీటిపారుదల పద్ధతి కోసం సుస్థిర వ్యవసాయంపై జాతీయ మిషన్ (NMSA) యొక్క ప్రమాణములను అనుసరించి ఆర్థిక సహాయం క్రింద చూపినట్లు ఇవ్వబడును.

ఎ) సన్నకారు, చిన్నకారు రైతులకు యంత్ర పరికరాల యొక్క స్థాపన ఖర్చులలో 35శాతం, DPAP/DDP ప్రాంతాల్లోని కాకుండా ఉన్న ఇతరులకు, పరికరాల స్థాపన ఖర్చులో 25శాతం

బి) సన్నకారు, చిన్నకారు రైతులకు పరికరాల ధరలో 50శాతం వాటిని స్థాపించుటకు ఇవ్వబడును. DPAP/DDP ప్రాంతాల క్రింద ఉన్న ఇతరులకు స్థాపన ఖర్చులలో 35శాతం ఇవ్వబడును.

### కె) నీటి సరఫరా

నీటిని వనరు నుండి పొలమునకు తీసుకొనిపోవు నీటిపైపులు పంపిణీ చేయుటకు, వాటి ధరలో 50శాతం హెచ్‌డిపిఇ పైపు మీటరుకు రూ. 50/– ప్రకారం, రూ.35/– పివిసి పైపులకు, రూ.20/–లు హెచ్‌డిపిఇ ల్యామినేటెడ్ ట్యూబులకు మొదలగు ఇతర రకాల నీటిని తీసుకొని పోవు పైపులకు ఒక్కో రైతునకు గరిష్ఠంగా 600 మీ పైపులు మరియు రూ.15,000/– ప్రకారం అందించబడును. ఆ పైపు పరిమాణం రైతుల ఇష్టం పై ఆధారపడి వుండును.

## సాంకేతిక పరిజ్ఞానం బదిలీ కార్యక్రమం

### ఎల్) అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానంపై క్షేత్రస్థాయి ప్రదర్శనలు

క్షేత్రస్థాయి ప్రదర్శనల అమలుకై మొత్తం బడ్జెట్‌లో 33 శాతం ప్రతిపాదించబడినది. ఈ ప్రదర్శనలు ఒక్కొక్క గ్రామము/మండలములో 50 హెక్టారుల విస్తీర్ణములో బృందముతో నిర్వహించబడును. ఈ సామూహిక ప్రదర్శనలు నిర్వహించుటకు విత్తనాలు, విత్తన శుద్ధి, సూక్ష్మపోషకాలు, సహజ/జీవకారకాలు, సహజ/జీవ ఎరువులు, ఎకో ఫ్రెండ్లీ లైట్‌ట్రాప్స్.(NCIPM మోడల్) మొ॥వాటి ఖర్చుల నిమిత్తమై ఆర్థిక సహాయము అందించబడును. వాటి ఖర్చు క్రింద పట్టికలో తెలుపబడినది.

| క్రమ సంఖ్య | పంట | నిధులు (రూపాయలు/హెక్టారుకు) |
|---|---|---|
| 1 | వేరుసెనగ | 10,000 |
| 2 | ప్రొద్దుతిరుగుడు | 4000 |
| 3 | నువ్వులు/కుసుమలు | 3000 |
| 4 | ఆముదం | 6000 |

### ఎం) రైతు క్షేత్ర పాఠశాలలు

10 హెకార్టుల విస్తీర్ణంలో 30 మంది రైతులకు రు. 26,700 ఆర్థిక సహాయంతో రైతు క్షేత్ర పాఠశాలలు నిర్వహింపబడును. రైతులకు ఈ శిక్షణను ఇచ్చు నిపుణులు ICAR, ANGRAUల శాస్త్రజ్ఞులు మరియు వ్యవసాయాధికారులు.

### ఎన్) రైతులకు శిక్షణ

ఖరీప్, రబీ పంట కాలంలో నూనె గింజల సాగు ఆధారిత శిక్షణలు నిర్వహించేందుకు ప్రతిపాదించడం జరిగింది. ఈ శిక్షణ 2 రోజుల పాటు 30 మంది రైతులకు నిర్వహింపబడును. ఒక్కొక్కరికి రోజుకు రూ. 400/–ల ప్రకారం మొత్తం రూ. 24,000/– ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది.

### ఒ) విస్తరణాధికారులకు/ కార్యకర్తలకు / ఉత్పత్తి సాధనాలు ఇచ్చే డీలర్లకు శిక్షణ

సుమారు 20 మంది అధికారులకు 2 రోజులు కొరకు శిక్షణ ఇవ్వబడును. ఒక్కొక్కరికి రోజుకు రూ. 900 ప్రకారం రూ. 36,000 లు కేటాయించబడినది. విస్తరణాధికారుల శిక్షణా కార్యక్రమాలు DDA (రైతుల శిక్షణా కేంద్రాలు) సంబంధిత పంటల శాస్త్రజ్ఞులు, DAATT కేంద్రాల శాస్త్రజ్ఞులు, KVK ల యొక్క సహకారంతో నిర్వహించబడును.

### పి) మిషన్ ఖర్చులు

మొత్తం కేటాయింపులో 3.0 శాతం NFSM Oilseeds క్రింద పునః పరిశీలన మరియు మూల్యాంకనం కొరకు అత్యవసరమైన ఖర్చులు నిపుణుల నిర్వహణ ఖర్చులకు కేటాయించడమైనది.

నూనెగింజలకై కేటాయించబడిన ద్రవ్యములో 1శాతం, నిధులు ప్రచార ఖర్చు రైతులకు విజ్ఞాన యాత్రలు, రాష్ట్ర స్థాయి నిపుణల నియామకం, ప్రైవేటు వాహనాల అద్దెలు) మరియు ఆకస్మిక ఖర్చులకు కేటాయించడం జరిగింది. **స్వచ్ఛంద నిధులు** (ఫ్లెక్సీ నిధులు) బడ్జెట్‌లోని 10 శాతం నిధులు కార్యాచరణ పథకంలో లేని ఖర్చులకై స్వచ్ఛంద నిధులు వినియోగించబడును.

## 2018-19 సం॥లో ఎన్.ఎఫ్.ఎస్.ఎం. (నూనెగింజలు) పథకం యొక్క కార్యాచరణ ప్రణాళిక

| రాష్ట్రం: ఆంధ్రప్రదేశ్ | | | 2018-19 ప్రతిపాదిత లక్ష్యాలు | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | (రూ. లక్షలలో) |
| క్ర.సం | అంశాలు | సహాయం | యూనిట్ | భౌతికం | కేంద్ర వాటా | రాష్ట్ర వాటా | మొత్తం |
| I. | విత్తనాంశం | | | | | | |
| 1 | ప్రజననదారుని విత్తన కొనుగోలు | Rs.13500 | క్వింటాళ్ళు | 195 | 15.80 | 10.530 | 26.325 |
| 2 | పునాది విత్తన ఉత్పత్తి | Rs.2500 | క్వింటాళ్ళు | 334 | 5.01 | 3.340 | 8.350 |
| 3 | ధృవీకరింపబడిన విత్తనోత్పత్తి | Rs. 2500 | క్వింటాళ్ళు | 408 | 6.12 | 4.080 | 10.200 |
| 4 | ధృవీకరింపబడిన విత్తనాల సరఫరా (వేరుశనగ కె-6) | Rs.4000 | క్వింటాళ్ళు | 11603 | 278.47 | 185.648 | 464.120 |
| 5 | ధృవీకరింపబడిన విత్తనాల సరఫరా (వేరుశనగ కె-6) ఎన్ఎస్సి | Rs.4000 | క్వింటాళ్ళు | 2900 | 69.60 | 46.400 | 116.000 |
| | మొత్తం | | | 15440 | 374.997 | 249.998 | 624.995 |
| II. | సాంకేతిక బదిలీ | | | | | | |
| 5 | బ్లాకులవారీ ప్రదర్శనలు | | | | | | |
| | ఎ) వేరుశెనగ | Rs.10000 | హెక్టార్లు | 4315 | 258.90 | 172.60 | 431.50 |
| | బి) నువ్వులు | Rs.6000 | హెక్టార్లు | 454 | 8.17 | 5.45 | 13.62 |
| | సి) ఆముదము | Rs.3000 | హెక్టార్లు | 371 | 6.68 | 4.45 | 11.13 |
| | డి) ప్రొద్దుతిరుగుడు | Rs.4000 | హెక్టార్లు | 371 | 8.90 | 5.94 | 14.84 |
| | ఇ) కుసుమలు | Rs.3000 | హెక్టార్లు | 148 | 2.66 | 1.78 | 4.44 |
| | ఉపమొత్తం | | | 5659 | 285.32 | 190.21 | 475.53 |
| 6 | రైతు పొలంబడులు | Rs.26700 | సంఖ్య | 297 | 47.58 | 31.72 | 79.30 |
| 7 | రైతు శిక్షణలు | Rs.24000 | సంఖ్య | 13 | 1.87 | 1.25 | 3.12 |
| 8 | అధికారులకు శిక్షణలు | Rs.36000 | సంఖ్య | 13 | 2.81 | 1.87 | 4.68 |
| | మొత్తం | | | 5982 | 337.58 | 225.0516 | 562.629 |
| III. | ఉత్పత్తి సాధనాలు | | | | | | |
| 9 | రైజోబియం వర్ధన సరఫరా / పియస్బి | Rs.300 | హెక్టార్లు | 745 | 1.34 | 0.894 | 2.235 |
| 10 | సస్యరక్షణ మందులు, కలుపు మందుల సహా | Rs.500 | హెక్టార్లు | 8225 | 14.81 | 9.87 | 24.675 |
| | ఉపమొత్తం | | | 8970 | 16.15 | 10.764 | 26.91 |
| | వ్యవసాయ పరికరాలు మరియు నీటిపారుదల సాధనాలు | | | | | | |
| 11 | సస్యరక్షణ పరికరాలు సరఫరా | | | | | | |
| | ఎ) మనుష్యులతో పనిచేయబడు | Rs.800 | సంఖ్య | 79 | 0.379 | 0.2528 | 0.632 |
| | బి) శక్తి పరికరాలు | Rs.10000 | సంఖ్య | 96 | 5.760 | 3.84 | 9.60 |
| | ఉపమొత్తం | | | 175 | 6.139 | 4.0928 | 10.232 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 12 | అభివృద్ధి చెందిన వ్యవసాయ పనిముట్ల సరఫరా | | | | | | |
| | ఎ) మనుషులతో పనిచేయుట | Rs.10000 | సంఖ్య | 23 | 13.80 | 9.20 | 23.00 |
| | బి) ట్రాక్టర్ల సహాయంతో లాగబడు | Rs.63000 | సంఖ్య | 26 | 9.83 | 6.55 | 16.38 |
| | సి) నీటి సరఫరా పైపులు | 50% రాయితీ రూ.15000 లోబడి | మీటర్లు | 3656 | 329.04 | 219.36 | 548.40 |
| | మొత్తం 12(ఎ) నుండి 12(సి) | | | 3705 | 374.95 | 249.97 | 624.922 |
| IV. | | | | | | | |
| 14 | ప్లెక్సీ నిధులు | | | | | | |
| | ఎ) డిజిల్ పంపు సెట్స్ | Rs.10000 | సంఖ్య | 2083 | 124.98 | 83.32 | 208.30 |
| | ప్లెక్సీ మొత్తం ఖర్చులు | | | 2083 | 124.98 | 83.32 | 208.300 |
| V. | మిషన్ నిర్వహణ ఖర్చులు | | | | | | |
| i. | స్పందన సందర్శనలు | | | | | | |
| | ఎ) జిల్లాలో | Rs.9000 | సంఖ్య | 38 | 2.05 | 1.37 | 3.42 |
| | బి) జిల్లా వెలుపల | Rs.12000 | సంఖ్య | 39 | 2.81 | 1.87 | 4.68 |
| | సి) రాష్ట్ర వెలుపల | Rs.24000 | సంఖ్య | 33 | 4.75 | 3.17 | 7.92 |
| | ఉపమొత్తం | | | 110 | 9.612 | 6.408 | 16.02 |
| ii. | ప్రచార ఖర్చు | | సంఖ్య | | 6.00 | 4.00 | 10.00 |
| iii. | ఆకస్మిక ఖర్చు | | సంఖ్య | | 6.17 | 4.11 | 10.28 |
| iv. | ఉద్యోగుల జీతాలు | | సంఖ్య | | 7.20 | 4.80 | 12.00 |
| v. | సెమినార్ / వర్క్ షాప్/ మీటింగ్ | | సంఖ్య | | 6.00 | 4.00 | 10.00 |
| vi. | ప్రైవేటు వాహన నియాయకం | | | | 2.52 | 1.68 | 4.20 |
| | మొత్తం | | | | 37.50 | 25.00 | 62.50 |
| | మొత్తం | | | | 1250.01 | 833.34 | 2083.34 |